## వికలాంగులకు బస్సు పాసులు ఇవ్వటానికి స్పెషల్ క్యాంపులు

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త**

హకీంపేట్ ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో వికలాంగులకు బస్సు పాస్ సౌకర్యం కల్పించటానికి ఆర్టీసి బంపర్ ఆఫర్‌ను అవకాశం కల్పించిందని ఈ నెల 27న శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో క్యాంపులు నిర్వహించి బస్సు పాస్‌లు ఇవ్వటం జరుగుతుందని హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ భవ భూతి పేర్కొన్నారు. హకీంపేట్ డిపోకు సమీప మండలాలుగ ఉన్న శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల వారికి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రజలకు వారి అవసరాలపై అర్హులైన వికలాంగులకు ఉచిత బస్సు పాసులు ప్రయాణీకులకు అందించటానికి స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వికలాంగులు బస్సు పాసులు కావాల్సిన వారు సదరన్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు పాస్‌ఫోటో తీసుకుని మండల కార్యాలయంకు రావాల్సి ఉంటుందని ఆయన సూచించారు. మూడుచింతలపల్లి మండల కార్యాలయంలో 27న ఉదయం 10గంటల నుంచి క్యాంపు ప్రారంభం అవుతుందని ఆసక్తిఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని చేవెళ్ల, చిలుకూరు ,నార్సింగి ,షేక్ పేట్, కొత్తగడి కోకట్(యాలాల్,)మోమిన్ పేట్ (బూర్గుపల్లి,)బంట్వారం (తొల్కట్ట) అనంతగిరిపల్లి, పరిగి, కొండగల్ (ముడిమ్యాల్), పెద్దేముల్ (తాండూర్) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలల్లో తెలుగు, హిందీ, ఆంగ్లం, గణీతం, భౌతిక, రసాయన, సాంఘిక, జంతు, వృక్ష, అర్ధశాస్త్రం, పౌరశాస్త్రం, లైబ్రరీయన్, హెల్త్ సూపర్‌వైజర్, పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఆర్‌ఆర్, వెస్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాంతియ సమన్వయకరనత డాక్టర్ శారద వెంకటేష్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పిజిబిఈడి, జిఎన్ ఎం, బిపిఈడి, బిఎల్ఐసి అర్హతలు కలిగి ఉండాలన్నారు. చిలుకూరు సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలల్లో జూలై28 శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే డెమోకు సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. వివరాలకు ఫోన్ నెం 9490522 423కు సంప్రదించాలని సూచించారు

## విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ మండలంలోని పెండ్లిమడుగ, ఎర్రవల్లి, ద్యాచారం గ్రామాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామాల నిర్వహణ బాగున్నదని ద్యాచారం గ్రామ సర్పంచ్ ,కార్యదర్శిని ఆయన అభినందించారు. అధికారులందరూ కలిసి పనిచేస్తే గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. ద్యాచారం గ్రామంలో పల్లె ప్రకతి వనంలో పెంచిన మొక్కలు బాగున్నాయని ,నర్సరీ నిర్వహణ కూడా బాగుందన్నారు. ద్యాచారం గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్స్, ఇంకుడు గుంతలు లక్ష్యం మేరకు ఏర్పాటు చేసుకున్నందుకు సంతృప్తి వ్యక్తపరిచారు. హరితహారంలో భాగంగా అన్ని గ్రామాలలో అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున గ్రామాలలో దోమలు, అంటువ్యాధులు, ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టి మురికి నీరు నిల్వకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో గల రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎంపిడివో సత్తయ్య, డివిజన్ పంచాయతీ అధికారి అనిత, ఎంపిఓ నాగరాజు, గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం



రంగారెడ్డి జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు.

**మహేశ్వరం, జూలై 25, (ప్రభాతవార్త) :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై అంతిమ యుద్ధంగా ఛలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ విజయవంతానికై మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు సన్నహాక సదస్సు నిర్వహణ కోసం మహేశ్వర మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన రంగారెడ్డి జిల్లా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు రంగారెడ్డి జిల్లా ఇంఛార్జీ తీగల ప్రదీప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏబీసీడీ వర్గీకరణ సాధనే మాదిగ మాదిగ ఉప కులాల అంతిమ లక్ష్యంగా యుద్ధనికి సిద్ధం కావాలని ఆయన పిలుపుని చ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న విధానాలను మాదిగలకు వివరిస్తూ వర్గీకరణ లేని పక్షణ మాదిగ జాతీ నిర్వీర్యతకు గురవుతుందని తస్మాత్ జాగ్రత్త అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఉమ్మడి రంగారె డ్డి జిల్లా ఇంఛార్జీ రావుగాళ్ల బాబు, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జీ మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ్మామాదిగ, ఎంఎస్పీ జిల్లా రాష్ట్ర నాయకుడు బత్తిని సుధాకర్ మాదిగ, కాల పాండు, బక్కని రవి తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మాజీ జడ్పిటిసి పర్మయ్య సేవల చిరస్మరణీయం

**-చేవెళ్లలోని నాయకులంతా స్వర్గీయ ఇంద్రారెడ్డి శిష్యులే**

**- విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి వెల్లడి**

**చేవెళ్ల, జూలై 25, ప్రభాతవార్త**

చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి పెద్దోళ్ల పర్మయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, చేవెళ్ళ మండలంలోని నాయకులంతా స్వర్గీయ ఇంద్రారెడ్డి శిష్యులేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి వెల్లడించారు. మంగళవారం చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామంలో చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి పెద్దోళ్ల పర్మయ్య విగ్రహంను ఆవిష్కరించారు. చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి తన స్వంత నిధులతో 20లక్షలతో నిర్మించే మిని ఫంక్షన్ హాల్‌కు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఇంద్రారెడ్డి రాజకీయంగా చాలా మందికి చేయూతనిచ్చారని, అయన శిష్యులందరూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం అలవాటుగా ఉందన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు ఎప్పటికి తమకు కుటుంబసభ్యులుగానే తమను అదరిస్తారన్నారు. చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి పర్మయ్య స్వప్రయోజనాలను ఆశించకుండా అభివద్ధి కోసమే పనిచేశారన్నారు. అయన చేచసిన సేవలు ఎప్పటికి మరిచిపోలేరన్నారు. తమ కుటుంబంకు చేవెళ్ల ప్రాంతం ఇంటిపేరుగా మారిపోయిందన్నారు. రామన్నగూడ గ్రామానికి యువత, విద్యార్థుల కోసం లైబ్రేరిని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తన తండ్రి పర్మయ్య పేరుమిద అయన కొడుకు దయాకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయన్నారు. మాజీ జడ్‌పిటిసి పర్మయ్య అడుగు జాడల్లో తనయుడు దయాకర్ నడుచుకుంటూ అయన అశాయ సాధనకు పాటుతున్న దయాకర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఏమ్మెల్యే కెఎస్ రత్నం, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, వైఎస్ ఎంపిపి శివప్రసాద్, సీనియర్ నాయకులు వెంకట్‌స్వామి, రామన్నగూడ సర్పంచ్ లావణ్యశంకర్, మాజీ సర్పంచ్ పెద్దోళ్ల ప్రబాకర్, నాయకులు మాధవరెడ్డి, శివానందం, జనార్దన్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, రామగౌడ్, బాల్‌రాజ్, వెంకటేశంగుప్తా, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, దండు సత్యనారాయణ, చేవెళ్ల సర్పంచ్ శైలజ తదితరులు పాల్గొన్నారు.



రామన్నగూడలో చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి పర్మయ్య విగ్రహంను ఆవిష్కరించిన విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితారెడ్డి

## ప్రాజెక్టులకు జలకళ



కోట్‌పల్లి ప్రాజెక్టు



పరిగి లఖ్నపూర్ ప్రాజెక్టు



యాలాల జంటుపల్లి ప్రాజెక్టు

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించేలా చర్యలు : జిల్లా కలెక్టర్

**-ఎన్నికల ఏర్పాట్లపై పలు సూచనలు చేసిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. నగరం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. దీనికి సంబంధించి ఆ తరువాత జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే నేపథ్యంలో వచ్చిన ధరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ఫారం 6,7,8. కింద వచ్చిన ధరఖాస్తులతో పాటు జిల్లా వ్యాప్తంగ అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారుల (ఈఆర్ఓలు)తో ఫారమ్ డిస్పోజల్, అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని, దీనిని బుధవారం సాయంత్రం వరకు అన్ని పూర్తి చేస్తామని ఎన్నికల అధికారికి కలెక్టర్ వివరించారు. తాను కూడ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించినట్లు వివరించారు. జిల్లా వ్యాప్తంగ ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై ముందస్తుగ సమావేశాలు కూడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు కూడ వివరించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో ఓటర్లకు ఓటుపై అవగాహనతో పాటు ఈవిఎం, వివిప్యాట్స్‌కు సంబంధించిన వివరాలను తెలియజేస్తున్నామన్నారు. మొబైల్ వ్యాన్‌ల ద్వారా ఓటు వేసే విధానాన్ని తెలియజేస్తున్నట్లు, ఓటు హక్కు గురించి కూడ అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కీసర ఆర్డీఓ రాజేశ్‌కుమార్, ఎన్నికల అధికారులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు

## జిల్లాలో నలుగురు ఎస్ఐలు బదలీ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

జిల్లాలో నలుగురు ఎస్ఐల బదలీలు అవ్వడం జరిగిందని జిల్లా ఎస్పి కోటి రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పి కోటిరెడ్డి ఓ ప్రకటనలో మాట్లాడుతూ...సంగారెడ్డి జిల్లా నుండి జిల్లాకు బదిలీపైన వచ్చి నలుగురు ఎస్ఐలు గోపాల్‌కు కొడంగల్ పోలీస్ స్టేషన్ ఎస్-2, ఎన్ రాములు పరిగి పోలీస్ స్టేషన్ ఎస్-2 ,ఎండి సర్దార్ యాల పోలీస్ స్టేషన్ ఎస్-2, రాణి ధరూర్ పోలీస్ స్టేషన్ ఎస్-2గా ఉన్నత అధికారుల ఆదేశాలమేరకు పోస్టింగ్‌లు ఇవ్వడం జరిగిందిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

## కూలిన ఇండ్లను పరిశీలించిన వీర్లపల్లి శంకర్



కూలీపోయిన ఇండ్లను పరిశీలిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, జూలై 25, (ప్రభాతవార్త) :**

గత వారం రోజులుగా మండల పరిధిలో కూరుస్తున్న వర్షాలకు కూలిన ఇండ్లను మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సందర్శించి పరిశీలించారు. ఉదయం మండల కేంద్రానికి చేరుకొని పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోరిగ నరేందర్‌తో కలిసి మండల కేంద్రంలోని చాకలి సువర్ణ, జిల్లేళ్ల భాస్కర్, కాడిగళ్ల దాసు, మంగలి నర్సమ్మల కూలిపోయిన ఇండ్లను పరిశీలించారు. అనంతరం చెర్కు పల్లి గ్రామంలో కూలిపోయిన జాకారం పెంటమన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులు ధైర్యంగా ఉండి ఇళ్లు కూలిపోయిన సమాచారాన్ని అధికారులకు తెలియపర్చాలని సూచించారు. అనంతరం బాధితులను ఒక్కొక్కరికి 10వేల చొప్పున నగదుతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. బాధితులను స్థానిక నాయకులు, కార్యకర్తలు అండగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బోయి కృష్ణయ్య, రాయికంటి రామస్వామి, బేగరి రవికుమార్, మల్లేష్, పుర్ర ఆనంతయ్య, రామగళ్ల శ్యాం కుమార్ పాల్గొన్నారు.

## రైతుల పంటసాగు వివరాలు నమోదు సర్వే



దరఖాస్తు ఫారాలను తీసుకుంటున్న ఎఈఓ శైలజ.

**బొంరాస్‌పేట్, జూలై25, ప్రభాతవార్త :**

ఎడిఎ శంకర్ రాథోడ్ బొంరాస్‌పేట్ మండలం వడిచర్ల గ్రామంలో మంగళవారం రైతులు వర్షకాలంలో సాగుచేసిన పంటల వివరాలను సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున పంటలు దెబ్బతింటాయాని, అందుచేత రైతులు పంటపొలంలో నీరు నిలువకుండా చూసుకోవాలన్నారు. ఫార్ములా-4 అనే మందును 5వందల గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని పైపాటుగా ఎరువులను వేసుకోవాలని మొక్కకు శక్తి వచ్చి ఆకులు, పూత, పిందే ఆరోగ్యంగా ఉంటుందని అయన సూచించారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు రైతుభీమా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు రైతుభీమా పథకం కోసం జూన్ 18 వరకు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు ఆగస్టు 5వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారు మాత్రమే అర్హులు అని అయన తెలిపారు. రైతులు దరఖాస్తు కొరకు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌లు తీసుకోని సంబంధిత ఎఈఓలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ రేణుక, రైతులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాల వద్ద బిజెపి నాయకుల నిరసనలు

**-సిఎం దత్తత గ్రామం కేశవరంలో ఏళ్లు గడుస్తున్నా పూర్తి కాని వైనం**

**-వెంటనే నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు కేటాయించాలి**

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్**

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త**

కేశవరం గ్రామంలో పేదల కోసం డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాల కోసం పనులు చేపట్టి పూర్తి చేయకుండానే వదిలేసి పెండింగ్‌లో పెట్టటాన్ని నిరసిస్తూ శామీర్‌పేట ఉమ్మడి మండల బిజెపి నాయకులు సందర్శించి నిరసనలు తెలిపి ఆందోళన వ్యక్తం చేశారు. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామాన్ని బిజెపి నాయకులు సందర్శించి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలను తీసి వదిలేసిన గుంతలను, పిల్లర్స్‌ను వారు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాల కోసం శంకుస్థాపనలు చేసి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయకుండ మధ్యలో వదిలివేయటం పట్ల బిజెపి నాయకులు సందర్శించి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. గుంతలు తీసి పిల్లర్లు లేపి మధ్యలోనే వదిలేశారని అన్నారు. ఈ సందర్భంగ బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ కేశవరంలో గత ఆరేళ్ల కిందట డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం గుంతలు తీసి పిల్లర్లు నిలబెట్టి నిర్మాణ పనులు వదిలేశారని విమర్శించారు. సిఎం కెసిఆర్ దత్తత తీసుకుని పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి నామమాత్రంగా పనులు చేపట్టి మధ్యలోనే వదిలేశారని, ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు పనులు చేపట్టకపోవటం దారుణమని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వెంటనే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వమ్ము చేసిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ది శ్రీనివాస్‌తో పాటు శామీర్‌పేట ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షులు నందాల శ్రీనివాస్, కె.యాదగిరి, పి.నర్సింహ్మారెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్, జిల్లా బిజెపి కార్యదర్శి హైమారెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు సుధాకర్‌నాయక్, సునీతనాయక్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి వెంకటేశ్‌నాయక్, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి నాగరాజుచారి, బిజెవైఎం జిల్లా కార్యదర్శి బి.శివ, మండలాల ప్రధాన కార్యదర్శులు జంగారెడ్డి, నర్సింగ్‌రావు, మండల ఉపాధ్యక్షులు సొప్పరి లక్ష్మణ్, మండల బిజెవైఎం అధ్యక్షులు జి.వేణు, నరేశ్, జిల్లా కార్యదర్శి సాయిగౌడ్, ఓబిసి మోర్చ అధ్యక్షులు నాగరాజుగౌడ్, లక్ష్మినారాయణ, డప్పు రతన్, మశ్చేందర్‌రెడ్డి, నాగార్జునపటేల్, పి.జగన్, మోహన్‌రెడ్డి, పరమేశ్‌గౌడ్, నారాయణ, సూర్య, శ్రీధర్, నరేశ్, నవీన్, శేఖర్, వినయ్, సంజయ్, అశోక్, గణేశ్, రాఘవేందర్‌రావు, శ్రీధర్‌రెడ్డి, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.



కేశవరంలో డబల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయకుండ వదిలేసిన స్థలంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొని నిరసనలు తెలిపిన దృశ్యం

# శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించిన డిసిపి శబరీష్

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త**

విస్తారంగ భారీ వర్షాలు కురుస్తున్నందున భారీ ఎత్తున శామీర్‌పేట పెద్ద చెరువులోకి కొత్త నీరు చేరుతున్నందున మేడ్చల్ జోన్ నూతన డిసిపి శబరీష్ సందర్శించి పరిశీలించారు. మంగళవారం శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించి చెరువులో పెరుగుతున్న నీటి మట్టంను, చెరువు స్థితిగతులను, పరిసరాలను ఆయన పరిశీలించారు. చెరువు నిండటానికి నీరు చేరుతున్నందున ఆయన సందర్శించి పరిశీలించారు. శామీర్‌పేట పెద్ద చెరువు నిండటానికి చేరువలో ఉన్నందున శామీర్‌పేట పోలీసులు అప్రమత్తంగ ఉండాలని, ఎలాంటి సంఘటనలు అంటూ జరగకుండ ఉండటానికి వెంటనే పెద్ద చెరువు వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని నూతన డిసిపి శబరీష్ స్థానిక పోలీసులకు సూచించారు. నూతన డిసిపి శబరీష్ వెంట శామీర్‌పేట సిఐ నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట పెద్ద చెరువును సందర్శించిన మేడ్చల్ జోన్ నూతన డిసిపి శబరీష్, పాల్గొన్న శామీర్‌పేట సిఐ నిరంజన్‌రెడ్డి

## అయ్యవారిపల్లి వాగులో దూకి మహిళ అదృశ్యం

**- సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు**

**- గాలింపు చర్యలు చేపట్టిన గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది**

**- సాయంత్రమైన కనిపించని మహిళ మృతదేహం**

**- వాగు వద్ద మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు**



వాగు వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు...

**షాద్‌నగర్, జూలై 25, (ప్రభాతవార్త) :**

కుటుంబ కలహాలతో ఓ మహిళ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడి అదృశ్యమైన సంఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అయ్యవారిపల్లి గ్రామస్థులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన మహిళ కొందుర్గు మండలం పాత అగిర్యాల గ్రామానికి చెందిన గుమ్మడి నిర్మల (35) అనే మహిళగా తెలిపారు. రోజు కూలీగా పనులు చేసుకునే నిర్మల అయ్యవారిపల్లిలో కూలీ పనులకు వచ్చింది. రోజు మాదిరిగానే పనులకు వెళ్లాల్సిన ఆమె మంగళవారం ఉదయం వాగు వద్దకు వచ్చి కొంత మంది స్థానికులు చూస్తుండగానే వాగులోకి దూకేసింది. దీంతో వెంటనే చుట్టుపక్కల పొలాల్లో పని చేసే యువకులు స్పందించి ఆమెను కాపాడటానికి ప్రయత్నించిన ఆమె నీటిలో మునిగి కనిపించకుండా పోయింది. దీంతో వెంటనే సర్పంచి లక్ష్మీరమేష్, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కార్మిక నాయకుడు కృష్ణాజీలు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న ఎస్సై దేవకీ తన సిబ్బందితో కలిసి వాగు వద్దకు చేరుకొని సంఘటనపై ఆరా తీసి స్థానికులతో, చూసిన వారితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గజ ఈతగాళ్లను, ఫైర్ సిబ్బందిని రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. నాలుగు గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకుండా పోయింది. దీంతో గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది వెనుతిరిగి వెళ్లారు. వాగు వద్ద అదృశ్యమైన నిర్మల కూతురు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చూపరులను, స్థానికులను కంటతడి పెట్టించాయి. వాగు ప్రవహం పెరగడంతో గాలింపు చర్యలు చేపట్టడం ఇబ్బందిగా మారింది.



గాలిస్తున్న గజ ఈతగాళ్లు, ఫైర్, పోలీస్ సిబ్బంది, (ఇన్‌సెట్‌లో గుమ్మడి నిర్మల) వాగులో దూకిన మహిళ

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విఆర్ఎల దృశ్యం

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలను రెగ్యులరైజ్ చేయటం పట్ల సిఎం కెసిఆర్ చిత్రపటానికి విఆర్ఎలు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు సత్యనారాయణ, కుమార్, మమత,తాజ్‌బాబా, ప్రసాద్, అరుణ, జ్యోతి, మహేందర్, ప్రమోద్, రమేశ్, వెంకటేశ, విఆర్ఎలు పలువురు పాల్గొన్నారు.

## బడి వేళల మార్పును ఉపసంహరించుకోవాలి - టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**షాద్‌నగర్, జూలై 25, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ పాఠశాలల వేళలను మార్పు చేస్తూ విడుదల చేసిన ఉత్తర్వులను ఉప సంహరించుకోవాలని మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనల వల్ల ప్రభుత్వ పాఠశాలల చదివే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు వాపోతున్నారు. ఉదయం 9.30 గంటల పాఠశాలలు ప్రారంభం కావడంతో ఎక్కువ శాతం విద్యార్థులు గ్రామాల్లోని వీధుల్లో ఆడుకుంటూ ఉంటారని, ప్రైవేటు పాఠశాలకు వెళ్లే పిల్లల కోసం ఆయా పాఠశాలల బస్సులు ఉదయం 7.30 గంటలకే గ్రామాలకు చేరుకొని ఆ పాఠశాలల విద్యార్థులు త్వరగా వెళ్లిపోతారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు మాత్రం 2 గంటల పాటు వీధుల్లో ఆడుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల పై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లి ప్రైవేటు వైపు వెళ్లే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తి బలోపేతం కావాలి అంటే ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3.35 గంటల వరకే ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ఉపసంహారించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ షాద్‌నగర్ డివిజన నాయకులు ఎన్.నర్సింహులుగౌడ్ తదితరులు ఉన్నారు.

## అలుగుపారిన మెట్లకుంట ఎల్లమ్మ చెరువు



అలుగు పారుతున్న ఎల్లమ్మ చెరువు

**బొంరాస్‌పేట్, జూలై25, ప్రభాతవార్త :**

బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా గత వారంరోజులగా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మంగళవారం మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలో ఎల్లమ్మ చెరువు అలుగుపారడంతో అలుగును చూసేందుకు సందర్శకుల తకిడిపెరిగింది. అలుగుపారడంతో రైతులు,గ్రామప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## వంతెనపై లైట్లకు మరమ్మతు పనులు



ఘట్‌కేసర్ మాధవరెడ్డి వంతెనపై ఐమాస్ట్ లైట్లకు మరమ్మత్తు పనులు చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, జూలై 25, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని మాధవరెడ్డి వంతెనపై హైమాస్ట్‌లైట్లకు మంగళవారం మరమ్మత్తులు చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్యయాదవ్, 10వ వార్డు కౌన్సిలర్ బర్ల శశికళలు లైట్లకు మరమ్మత్తు పనులు చేయించారు. వంతెనపై హైమాస్ట్ లైట్లు వర్షాలు పడి సీలుము రావడంతో లైట్లు వెలగక చీకట్లో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు క్రేన్ సహాయంతో రహదారికి ఇరువైపులా ఉన్న లైట్లకు మరమ్మత్తులు చేయించారు. వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేశ్, విద్యుత్ లై ల్‌మెన్ శ్రీరాములు, సలీం, సైదులు, సురేశ్ తదితరులు పనులు చేపట్టారు.

## వర్షాలకు కూలిన ఇండ్లకు వైయస్ఆర్ ట్రస్టు చేయూత



అవుశాపూర్‌లో ఓ మహిళ ఇంటి పైకప్పు వర్షాలకు కూలిపోవడంతో కవర్ అందజేస్తున్న వైయస్ఆర్ ట్రస్టు సభ్యులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త:**

మండలంలోని అవుశాపూర్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు ఓ ఇంటి పైకప్పు కూలిపోవడంతో వైయస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సభ్యులు కవర్ వేయించినట్లు తెలిపారు. అవుశాపూర్ గ్రామంలోని తోట లక్ష్మమ్మ ఇంటి పైకప్పు రేకులు పగిలిపోయి ఇంట్లోకి నీరు చేరడంతో మంగళవారం ఇంటిపైకప్పుకు కవర్ తెప్పించి వేయించినట్లు ట్రస్టు సభ్యుడు ఏనుగు మశ్చేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల నిత్యం కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లు కూలిపోతున్నాయని అన్నారు. పాత ఇండ్లు కూలినవారికి ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయడం లేదని అన్నారు. కనీసం కూలిన ఇంటి మరమ్మత్తుకైనా నిధులు కేటాయించాడం లేదని అన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు వైయస్ఆర్ ట్రస్టు తన వంతు సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గడీల వెంకటేశ్, చిలకమారి వెంకటేశ్, మహేశ్, రామ్, షేక్ ఇమామ్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## కందుకూరు ఎంఇఓ (ఇన్‌చార్జి) గా మనోహర్

**కందుకూరు, జులై 25, ప్రభాతవార్త:** కందుకూరు మండల విద్యాధికారి (ఇన్‌చార్జి) గా మనోహర్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కేశంపేట మండల విద్యాధికారిగా బాధ్యత లు నిర్వహిస్తున్న తాను కందుకూరు ఎంఇఒగా అదనపు బాధ్యతలను తీసు కోవడం జరుగుతుందన్నారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని మండలంలో విద్యావ్యవస్తను బలోపేతం చేయడం పాఠశాలల అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందన్నారు. ఉపాద్యాయులకు ఎల్లవేలలా అందుబా టులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రం కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు మురళీ మోహనాచారి, ఉపాద్యాయులు శ్రీనివాస్, మల్లికార్జున్, సిఆర్పిలు వెంకటేష్, షకీల్, ఐఇపిఆర్ సత్తయ్య, అపరేటర్ పాండు ఎంఐఎస్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు నిర్భయంగా సంచరించే రోజులు రావాలి

**-మణిపూర్ సంఘటన పట్ల సంఘీభావ నిరసన ప్రదర్శనలు**
**-గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన సిపిఐ,సిపిఎం నాయకులు**



శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద సిపిఐ,సిపిఎం నాయకులు,గ్రామపంచాయతీ వర్కర్స్ మణిపూర్‌లో శాంతి నెలకొనాలని సంఘీభావం నిరసన తెలిపిన దృశ్యం

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త**

మహిళలు నిర్భయంగ సంచరించే రోజులు రావాలని, మణిపూర్ సంఘటన అందరిని కలచివేసిందని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయ గేట్ వద్ద సిపిఐ,సిపిఎం నాయకులు, గ్రామపంచాయతీ వర్కర్స్ పాల్గొని మణిపూర్ సంఘటన పట్ల సంఘీభావం తెలుపుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 15మండలాల్లో జాతీయ, రాష్ట్రపార్టీల పిలుపు మేరకు సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు సంఘీభావంగ నిరసన ప్రదర్శనలు నిర్వహించటం జరిగిందన్నారు. మణిపూర్‌లో జరిగిన ఇద్దరు మహిళలను వివస్త్ర చేసిన సంఘటనలో నేరస్థులను కఠినంగ శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని శాంతిని నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బిజెపి పాలనలో మత,వర్గ రాజకీయాలు దాపురించి శాంతి లేకుండ పోతుందని అన్నారు. శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లకు కూడ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్‌తో పాటు పలువురు సిపిఐ,సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.కిష్టప్ప, మూడుచింతలపల్లి మండల సిపిఐ కార్యదర్శి టి.రాములుగౌడ్, సిపిఐఎం నాయకులు వై.ఎల్లయ్య, సిపిఐ,ఎఐటియుసి,సిఐటియుసి నాయకులు జి.చంద్రయ్య, డి.భూమయ్య, సుధాకర్, ముత్యాలు, నర్సింహ్మా, మల్లేశ్, కె.లక్ష్మి, దేవమ్మ, కళమ్మ, ఎ.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# 27న ఛలో కలెక్టరేట్ ..గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

**-విజయవంతం చేయాలి : ఐఎఫ్‌టియు,గ్రామపంచాయతీ ఆదర్శ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివబాబు**



మూడుచింతలపల్లి మండల కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు,గ్రామపంచాయతీ ఆదర్శ వర్కర్స్,యూనియన్ జిల్లా కార్యదర్శి శివబాబు,పాల్గొన్న నాయకులు, కార్మికులు

**శామీర్‌పేట, జూలై 25, ప్రభాతవార్త**

ఈ నెల 27వ తేదీన ఛలో కలెక్టరేట్ గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నందున గ్రామపంచాయతీ వర్కర్స్ అందరు కూడ పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు,గ్రామపంచాయతీ ఆదర్శ వర్కర్స్, యూనియన్ జిల్లా కార్యదర్శి శివబాబు పిలుపునిచ్చారు. మూడుచింతలపల్లి మండల పరిషత్,తహీల్దార్ కార్యాలయాల వద్ద గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొంటూ ధర్నా చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న శివబాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన మాట ప్రకారం సిఎం కెసిఆర్‌తో చర్చించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యోగుల కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగ గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమని అన్నారు. వెంటనే ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు మండల నాయకులు నర్సింలు, రవి, కృష్ణ, పలువురు కార్మికులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని గ్రామపంచాయతీ కార్మికులు స్పష్టం చేశారు.

# రైతులు వరికి బదులుగా పండ్లతోటల పెంపకం పట్ల ఆసక్తి చూపించాలి : ఎంపిపి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త:**

రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నయ పంటలు అయినా పండ్లతోటల పట్ల అవగాహన పెంచుకోవాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప సింగారం రైతు వేదిక భవన్‌లో మంగళవారం పండ్ల తోటల పెంపకంపై అవగాహన సదస్సు జరిగింది. మండల వ్యవసాయ అధికారి బాసీత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ రైతులు లాభసాటి పంటలైనా పండ్లతోటలు, కూరగాయాల వైపు మొగ్గు చూపాలని అన్నారు. ప్రభుత్వం పండ్లతోటల పెంపకం పట్ల మరిన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులను ప్రోత్సహించాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి బాసీత్ మాట్లాడుతూ 12 రకాల పండ్లతోటలపై ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలకు వంద శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేస్తుందని తెలిపారు. బీసీలకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందజేస్తుందని తెలిపారు. ఐదు ఎకరాల వరకు రైతులకు సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. మొక్కల పంపిణీ, నిర్వహణ వంటి ఖర్చులు మొత్తం ప్రభుత్వం మూడేళ్ల వరకు భరిస్తుందని ఈ అవకాశాన్ని ఆసక్తి కల్గిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కె. అంజిరెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బద్దం అనంత రెడ్డి, గ్రామ సర్పంచ్ శివశంకర్, వ్యవసాయ అసిస్టెంట్ అధికారి జగదీశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పండ్ల తోటల పెంపకంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

# షాబాద్ మండలంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎక్కడ



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**షాబాద్, జూలై 25, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రజల 60ఏళ్ల కల, విద్యార్థుల బలిదానాలను చూస్తూ ఉండలేక సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాస్త తాగుబోతు, దుర్మార్గుల చేతిలో అల్లాడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని హైతాబాద్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, రైతులకు రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, కేజీటూపీజీ ఉచిత విద్య, ఏమైయ్యాయని ప్రశ్నించారు. షాబాద్ మండలంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు శంకుస్థాపన చేసి ఏండ్లు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్కటి కూడా నిర్మించలేదన్నారు. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి అమాయక రైతులను దౌర్భాగ్యులుగా మార్చాడన్నారు. దివంగత నేత వైఎస్సార్ 2004 ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజానీకానికి వచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి వెంటనే అమలు చేశారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ మళ్లీ అధికారంలోకి రావడానికి బీఆర్ఎస్ పార్టీ ఎన్నినక్కజిత్తులు వేషాలు వేసినా వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు. రాహుల్‌గాంధీ వరంగల్ డిక్లరేషన సందర్భంగా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ,ఏడాదికి రూ.15 వేలు రైతుబంధు, తెల్లరేషన్‌కార్డులు, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి రూ.12వేలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, సొంతింటి నిర్మాణానికి రూ.5 లక్షలు, రాజీవ్ ఆరోగ్యశ్రీతో రూ.5లక్షలు ఉచిత వైద్యం, పెన్షన్ రూ.4వేలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వనుందన్నారు. అదేవిధంగా మహిళల కోసం ప్రియాంకగాంధీ ప్రత్యేక సౌకర్యాలు కల్పించనుందన్నారు. ఇందులో భాగంగా ఇంటర్ చదువుతున్న బాలికల కోసం స్కూటీ వాహనాన్ని, ఏకకాలంలో 2లక్షల ఉద్యోగాల కల్పన చేయనుందన్నారు. రాష్ట్ర ప్రజానీకం కాంగ్రెస్ వైపు చేస్తున్నారని, తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్.శేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్‌రెడ్డి, హైతాబాద్ ఉపసర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు జహంగీర్, సత్తయ్య, బురాన్, దశరథ్, మోమిన్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



మొక్కలను పంపిణీ చేస్తున్న సర్పంచ్

**షాబాద్, జూలై 25, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సంకేపల్లిగూడ సర్పంచ్ కుమ్మరి దర్శన్, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సంకేపల్లిగూడలో గ్రామసభ నిర్వహించన అనంతరం గ్రామస్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....మానవుని మనుగడకు చెట్టే ఆదరమని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటాం

**షాబాద్, జూలై 25, ప్రభాతవార్త :**

వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు పెంటయ్య తెలిపారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి క్రమబద్దీకరించి పే స్కేల్ అమలు చేయడం, తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏలు రాములు, అలివేలు, పద్మ, వెంకటేష్, నిరంజన్, నరేష్, శేఖర్, రాజు తదితరులు ఉన్నారు.



షాబాద్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

## మురింపిచారు.. నడపటం మరిచారు...

**చిన్నశంకరంపేట, జూలై 25, ప్రభాతవార్త:**

కరోనాకు ముందు ఆ గ్రామాల నుండి పాఠశాలలు, కళాశాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం ఉండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణించే వారు. తరువాత బస్సును కొన్ని సంవత్సరాలపాటు నిలిపివేశారు ఆర్టీసీ అధికారులు. చిన్న శంకరంపేట పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలకు, ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు ఖాజాపూర్,శాలిపేట, రామాయపల్లి, చెన్నాయిపల్లి, వెంకట్‌రావుపల్లి, మడూర్, సంగాయపల్లి నుండి విద్యార్థులు వెళ్తుంటారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల విద్యార్థులు తల్లితండ్రులు అధికారులకు మొర పెట్టుకుంటే కొన్ని రోజుల క్రితం విద్యార్థులకు కొరకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. బస్సు ఉదయం రామాయంపేట నుండి చిన్నశంకరంపేట వరకు ప్రత్యేక బస్సును కేటాయిం చారు. కాని గత నాలుగైదు రోజులుగా బస్సు రాకపోవడంతో విద్యార్థులు నరకం చూ స్తున్నారు. వర్షంలో తడుచుకుంటూ గత్యంతరం లేక ఆటోవాలలను ఆశ్రయించి ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసినప్పటికి రహదారి ఎక్కడా కూడ పాడవ్వలేదని, అయినా కూడ బస్సును మాత్రం నడపక పోవ దంపై ఆయా గ్రామాల తల్లితండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థులకు బస్సును పునరుద్దరించాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

### నారుమడుల్లో నిల్వవున్న నీటిని వెంటనే తొలగించాలి

**నర్సాపూర్, జూలై 25,ప్రభాతవార్త:** కురుస్తున్న వర్షాలతో జిల్లాలో వేసిన వరి తదితర పంటల్లో అనేక సమస్యలు వస్తాయని వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రిన్సిపాల్, నత్నాయపల్లి వ్యవసాయ శాస్త్రవేత్త శోభ అన్నారు. ఈ ప్రాంతంలో వరి పంటలు అధికంగా వేయడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు స్వల్పకాలిక రకాలు ఎంచుకుని వెదజల్లె పద్ధతి లేదా డ్రమ్ ఫీడర్ ద్వారా వరివిత్తుకుంటే తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చ న్నారు. ఇందుకుగాను కునారం సన్నాలు కెఎన్ఎమ్118 రకం వరి విత్తనాలు వ్యవసాయ పరిశోధనా స్తానం నత్నాయపల్లిలో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. పత్తి,మొక్కజొన్న, అపరాలు అంటే పెసరా, మినుము, కంది, మిరప నారు మడుల్లో వర్షాలకు నిల్వఉన్న నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. అంతేగాక పంటల్లో ఏదైనా చీడపీడలు ఆశించినట్లయితే వ్యవసాయాధికారులను సంప్రదించి నివారణకు చర్యలు తీసుకోవాలని శోభ సూచించారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

**దోమ.జులై 25 ప్రభాతవార్త**

మండల పరిదిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వ్యవసాయానికి,గృహవినియోగానికి విద్యుత్ సరఫరాలో మాటిమాటికి అంతరాయం ఏర్పడుతుంది.వ్యవసాయానికి బోరుమోటరు కోసం విద్యుత్ కనెక్షన్ కొరకు డిడిలు కట్టి నెలలు గడిచినా స్థంబాలు వైర్లు ఇవ్వడం లేదు.పొలాల్లో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతు (లూప్ లైన్) ఉన్న వైర్లు స్థంబాలు ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారు.ఈ విషయంపై మండల విద్యుత్ అదికారిని సంప్రదించినప్పటికి స్పందన లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు.తాజాగ మండల పరిదిలోని అయినాపూర్ గ్రామ యంపిటిసి విజయఅంజనేయులు విద్యుత్ అదికారిపై పిర్యాదు చేశారు.గ్రామములో గత ఇరువై రోజుల నుండి విద్యుత్ సరఫరా సక్రమంగా లేదని తెలిపారు.ఈ విషయంపై మండల విద్యుత్ ఏఇని పోన్‌లో సంప్రదించినా సమాదానం లేదని అన్నారు.విద్యుత్ అదికారులు స్పందించి మండలములో ఉన్న విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## అయిల్‌పామ్ తోటల పెంపకంకు దరఖాస్తు చేసుకోండి

**దోమ.జులై 25 ప్రభాతవార్త.**

అయిల్‌పామ్ తోటల పెంపకం కోసం ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అదికారి ప్రభాకర్‌రావు తెలిపారు.ఉద్యానవన శాఖ ద్వారా దోమ మండలములో 200 ఎకరాలలో అయిల్‌పామ్ తోటల పెంపకంకు మంజురు వచ్చినట్లు తెలిపారు.ఈ తోటల పెంకంకు రైతులందరు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.మొక్కకు 20 రైపాయల చొప్పున ఎకరానికి 1140 రూపాయల డిడి ని రైతు వాటాగా చెల్లించి ఇవ్వాలని తెలిపారు.బిందు సేద్యం కోసం ఎకరానికి 11500 సబ్సిడి ఇవ్వనున్నట్లు,నాలుగు సంవత్సరాల పంటకాలంకు ఎరువులు,అంతర పంటలకు సంవత్సరానికి 4200 రూపాయలు రాయితి రైతుకు నేరుగా బ్యాంకుఖా తాలోకి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఎస్ఇ,ఎస్‌టి రైతులకు 100 శాతం,ఇతర రైతులకు 90 శాతం రాయితి ఉంటుందని,రైతులకు తప్పని సరిగా బోరుమోటరు,విద్యుత్ కనెక్షన్ ఉండాలని తెలిపారు.ఈ నెల 31 తేది వరకు ఆయా గ్రామాలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అదికారులను సంప్రదించి దరఖాస్తులు అందజేయాలని అన్నారు.

## ఇంపాల్ ఘటనకు నిరసనగా పీఎం దిష్టిబొమ్మ దగ్ధం



ఘట్‌కేసర్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

**ఘట్‌కేసర్, జూలై 25, ప్రభాతవార్త:**

మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో మహిళల నగ్న ఊరేగింపు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించక పోవడం దారుణమని సీపీఎం, సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. ఘట్‌కేసర్‌లో మంగళవారం మణిపూర్ ఘటనను నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో వామపక్షపార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మ చేసి నిప్పంటిచారు. ఇంపాల్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగింపు దేశపరువును మంటగలిపిన ఘటనపై ప్రధాని మోదీ, మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వీరేంద్రసింగ్‌లు స్పందించకపోవడం గర్హనీయమన్నారు. ఈహేయమైన చర్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు కల్లూరి జయచంద్ర, లొట్టి ఈశ్వర్, సోమన్న, సీపీఎం నాయకులు చింతల యాదయ్య, నార్కెట్‌పల్లి సబిత, యాదగిరి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

**జహీరాబాద్, జూలై 25, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందిస్తామని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రకటించగా పెద్ద సంఖ్యలో (6వేల మంది వరకు) ధరఖాస్తులు చేసుకున్న వారికి మంగళవారం డ్రైవింగ్ పంపిణీ చేయడం ప్రారంభించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో లైసెన్సుకు దరఖాస్తులు చేసుకున్నవారికి లెర్నింగ్ లైసెన్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లెర్నింగ్ లైసెన్సులు అందచేస్తామన్నారు.

## సిఎంకు క్షీరాభిషేకం చేసిన విఆర్ఏలు

**చౌటకూరు, జూలై 25, ప్రభాతవార్త:** పేస్కేల్ అందిస్తూ జీవో జారీ చేయడం పట్ల విఆర్ఏల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. పే స్కేల్ జారీకి జీఓ జారీ చేయడంతో మండల విఆర్ఏలు సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్ రావు, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో విఆర్ఏలు పాండు, పెంటయ్య, నారాయణ, శ్రీనివాస్, సంగీత, మల్లేశ్వరి, ఈశ్వరమ్మ, మహేశ్వరి, క్రిష్ణవేణి, మల్లయ్య, మొగులయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన బిఆర్ఎస్ నేతలు

**నాగల్‌గిద్ద, జూలై 25, ప్రభాతవార్త:** విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం క్యాంప్ కార్యాలయంలో శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విదేశ పర్యటన వివరాలను ఎమ్మెల్యేను నాయకులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గుణవంతురావు పాటిల్, వార్డు సభ్యులు కొట్టే సదానంద్, భానుచంద్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మనూర్‌లో ఆత్మీయ మిత్రుల సమ్మేళనం

**మనూర్, జూలై 25, ప్రభాతవార్త:** మిత్రబంధం బలమైందని మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకులు విగ్రాం రామాగౌడ్, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మనూర్‌లో మంగళవారం ఆత్మీయ మిత్రుల సమ్మేళనం నిర్వహించారు. చిన్నతనంలో పాఠశాలలో చదువుకున్న రోజులను నెమరేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు సాయిలు, సంజీవ్, అశోక్, మన్నన్, అంజగౌడ్, శంకర్ గౌడ్, దుమ్మ రాజు, రాజు పాల్గొన్నారు.

## ప్రశంసాపత్రం అందుకున్న చంద్రకాంత్‌గౌడ్

**కంగ్టి, జూలై 25, ప్రభాతవార్త:** వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా చంద్రకాంత్ గౌడ్ మంగళవారం ప్రశంసా పత్రం అందుకున్నారు. కంగ్టిలోని లిటిల్ స్టార్ పాఠశాల కరస్పాండెంట్‌గా చంద్రకాంత్ గౌడ్‌ను ట్రైనర్‌గా నియమించినట్లు ఇంపాక్ట్ ఫౌండేషన్ సంస్థ బాధ్యులు గంప నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో రాచకొండ సైబర్ క్రైమ్స్ ఆఫ్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ జవ్వి నరేందర్‌గౌడ్, ఇంపాక్ట్ కో-ఆర్డినేటర్ రామచంద్రుడు మాదవి తదితరులు పాల్గొన్నారు. ట్రైనర్‌గా ప్రశంసాపత్రం అందుకున్న చంద్రకాంత్ గౌడ్‌ను పాఠశాల సిబ్బంది అబి.నందించారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపి

**దుబ్బాక, జూలై 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 12 వ వార్డుకు చెందిన బండి రాజయ్య ప్రమాదవశాత్తు మరణించాడు. విషమం తెలుసు కున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపీవెంట 12వ వార్డు కౌన్సిలర్ బట్టు యాదమ్మ ఎల్లం, బిఆర్ఎస్ నాయకులు బండి రాజు, గన్నె భూమిరెడ్డి, పలువురున్నారు.

## జలదిగ్బంధంలో వసంత్ విహార్ కాలనీ

**జహీరాబాద్, జూలై 25,ప్రభాతవార్త:** సోమవారం రాత్రి నుంచి మంగళ వారం ఉదయం వరకు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి పట్టణంలోని వసంత్ విహార్ కాలనీ జలదిగ్బంధంలో కూరుకుపోయింది. ఎగువ ప్రాంతం నుంచి పట్టణంలోకి వరద నీరు ఉధృతంగా వచ్చి కాలనీ లోకి చేరడంతో కాలనీ పూర్తిగా నీలమునిగిపోయింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. నిత్యావసర సరుకులు (పాలు, కూరగాయలు తదితర) తెచ్చుకునే పరిస్థితి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాలనీలోని లై సిఎం పాఠశాలకు పాఠశాల యాజమాన్యం సెలవు ప్రకటించారు. కాలనీలో కాల్వలు పెద్దగా లేకపోవడంతోనే ఎగువ నుంచి వస్తున్న వరద నీరు కిందకు పోక కాలనీలోకి నీరు వస్తోందని కాలనీ వాసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు వరద సహాయక చర్యలు చేపట్టినా శాశ్వత చర్యలు లేకపోవడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదని చెప్పవచ్చు.

### మరింత విస్తరణను ప్రకటించిన క్రంచిరోల్

శామిర్‌పేట జూలై25,ప్రభాతవార్త : క్రంచిరోల్,అనిమే కోసం అత్యుత్తమ ప్రదేశం ఈ యానిమే కంటెంట్ మరియు డబ్‌లను ప్రకటించింది.ఇంకా మార్కెట్‌లో మరింత పెట్టుబడిని మరియు దేశంలోని అన్ని ప్రాంతాల్లోని సూపర్-సర్వ్ అనిమే అభిమానులకు ఆశయాలను సూచించారు.ఈవెంట్‌లో తోటి అభిమానులతో అనిమే పట్ల తమకున్న ప్రేమను పంచుకున్నారు.క్రంచిరోల్ 2023 నాటికి 40 కొత్త సిరిస్‌లు మరియు 200 గంటల కంటెంట్‌ను జోడిస్తుందని ప్రకటించింది.

## పంట పొలాలలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



వంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

**ధారూర్ జూలై25,ప్రభాతవార్త :** గత నాలుగు,ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పొలాల్లో వర్షపు నీరు నిలుస్తున్నదని ,రైతులు పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు.మండల పరిధిలోని ధారూర్ క్లస్టర్‌కు అనుసంధానం గ్రామాలలో పంట పొలాలను మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంట పొలాల్లో నీరు నిల్వను తొలగించిన తర్వాత వెంటనే 19 : 15: 19 నానో యూరియా ఎరువులను పిచికారి చేయాల్సిందిగా సూచించారు.అంతేకాకుండా పత్తి పంటల్లో ఆశిస్తున్న రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి ఆసిఫిట్ 1.6 గ్రాములు పురుగు మందును ఒక లీటరు నీళ్లలో కలిపి పిచికారి చేయాలని అన్నారు.ఆయనతో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంజీవ్, సంతోస్ ఉన్నారు.

**రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి**

అర్హులైన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు.ప్రతి రైతు బీమా పొంది ధీమాగా ఉండాలని రైతులకు సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-డిఎస్పీ కోణం నర్సింహులు**



కోట్‌పల్లి ప్రాజెక్టు పరిశీలిస్తున్న డిఎస్పీ కోణం నర్సింలు

**ధారుర్ జూలై25,ప్రభాతవార్త :**

గత నాలుగు ఐదు రోజులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ కోణం నర్సింహులు సూచించారు.మండల పరిధిలోని దోర్నాల బ్రిడ్జి,కోట్‌పల్లి ప్రాజెక్ట్ ,ధారుర్ నుండి నాగసమందార్ వెళ్లే రహదారిని మంగళవారం డిఎస్పీ నర్సింహులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బ్రిడ్జిలపూ నుండి నీళ్లు ప్రవహిస్తుండగా వాహనాలు తీసుకొని వెళ్లరాదన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సూచించారు. ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉంటారని,అత్యవసరం ఉంటే 100కు డయల్ చేయాలన్నారు.ఆయనతో ధారుర్ సిఐ రామ కృష్ణ,ఎస్ఐ సంతోష్ కుమార్ ఉన్నారు.

## ఓట్ల నమోదు ప్రక్రియపై బిఎల్ఓలకు శిక్షణ



**చౌడపూర్ జూలై25,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఓటర్ల నమోదు ,బిఎల్ఓల విధులు,18 సంవత్సరాల నిండిన వారిని గుర్తించి ఓటు హక్కును కల్పించడం ,ఆన్‌లైన్ పొందుపరిచే విధానం,బూత్‌స్థాయిలో బిఎల్‌ఓల బాధ్యతలు,తదితర అంశాలపై బిఎల్ఓలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ కృష్ణా రెడ్డి,లాల్యా నాయక్,సెక్టోరియల్ ఆఫీసర్ ఉమేష్, మణి కుమార్,తహసీల్దార్,అశోక్ కుమార్,వెంకటగిరి,పంచాయతీ సెక్రటరీలు,పాల్గొన్నారు.

## క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం

**- త్వైక్వాండోలో బంగారు పతకాలు సాధించిన తరుణ్**

**- అభినందించిన మాజీ పట్టణ అధ్యక్షులు రావూఫ్**



క్రీడాకారున్ని సన్మానిస్తున్న అబ్దుల్ రావూఫ్

**తాండూరు, జూలై 25, ప్రభాతవార్త:**

క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లవేళల అందజేస్తామని బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావుఫ్ అన్నారు. తాండూరు పట్టణంలోని 33వ వార్డుకు చెందిన స్వర్గీయ ఉదయ్‌కుమార్ కుమారుడు తరుణ్(11) బెంగుళూరులో నిర్వహించే త్వైక్వాండో, కుంపూ పోటీలకు ఎంపికయ్యాడు. అయితే, ఈ పోటీలలో పాల్గొనేందకు ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో విషయం తెలుసుకున్న మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్ తరుణ్‌కు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహించారు. దీంతో తరుణ్ బెంగుళూరులో నిర్వహించిన పోటీలలో పాల్గొని త్వైక్వాండో, కుంపూ విభాగాలలో రెండు బంగారు పతకాలు సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం అబ్దుల్ రావూఫ్‌ను క్రీడాకారుడు తరుణ్‌తో పాటు కోచ్ శాంతుకుమార్‌లను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

**ధారుర్ జూలై25,ప్రభాతవార్త :**

ధారుర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం డిఎస్పీ కోణం నర్సింహులు సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ రీ మోడలింగ్ చేయడంతో బాగుందని ,పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కల సంరక్షించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం పట్ల పోలీస్ సిబ్బంది పనితీరును మెచ్చుకున్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ధారుర్ సిఐ రామకృష్ణ,ఎస్ఐ సంతోష్ కుమార్ ఉన్నారు.



మర్యాదపూర్వకంగా స్వాగతిస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్

# పోచారం మున్సిపల్ అభివృద్ధికి రూ.20 కోట్లు కేటాయించాలి

**- సిఎం కెసిఆర్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన చైర్మన్**

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్ అభివృద్ధి పనులకుగాను దాదాపు 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి మల్లారెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ సీఎంకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో సోమవారం సాయంత్రం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో కలిసి చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్‌లు కలిసినట్లు తెలిపారు. పోచారం మున్సిపల్ అభివృద్ధికిగాను నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ మిరాలం కుంట నుండి నాడెం చెరువు వరకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కొరకు, ఎన్టీపీసీ ఎక్స్ రోడ్డు నుండి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు నిర్మించుట, నారపల్లిలోని బాబానగర్ నుండి కొర్రెముల వరకు డ్రైనేజీ నిర్మాణం కొరకు నారపల్లి కట్టమైసమ్మ నుండి సప్తగిరి కాలనీ వరకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు, ఎల్ఐజీ కాలనీ నుండి యంనంపేట్ ఫ్లై ఓవర్ వరకు బీటీ రోడ్డు నిర్మించుట కొరకు, బంధం కుంట కల్వర్టు పనుల కొరకు, పోచారం నుండి చౌదరిగూడ వరకు



సీఎం కేసీఆర్‌ను కలిసిన చైర్మన్ కొండల్‌రెడ్డి దృశ్యం

డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కొరకు దాదాపు 20 కోట్లకు పైగా నిధులు కేటాయిం చాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వినతి పత్రం అందజేసినట్లు చైర్మన్ కొండల్ రెడ్డి తెలిపారు. చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్‌లు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. వీరి వెంబడి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు వెళ్లినట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలి



శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపిపి డి.గోవర్ధన్‌రెడ్డి

**- శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి**

**శంకర్‌పల్లి, జూలై 25 ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు అధికారులు సహకరించాలని శంకర్‌పల్లి ఎంపిపి డి.గోవర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇంటి స్థలాలు కలిగి ఉన్న వారికి వెంటనే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. మండలంలో పలు చోట్ల భారీ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటికి అనుమతులు ఉన్నాయా..? అని ప్రశ్నించారు. ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదని, మరి ఫామ్ హౌజ్‌లలో కట్టిన నిర్మాణాలకు ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రజలు అడుగుతున్నారని ఎంపిపి అన్నారు. రిసార్టులు, ఫామ్‌హౌజ్‌లకు అధికంగా పన్నులు వసూలు అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో వడ్డించడం సరికాదని అన్నారు. జనవాడ పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చి రిజిష్టర్‌లో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సయ్యద్ అక్బర్‌ను ఆదేశించారు. కొడంకల్ గ్రామ శివారులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని, వాటిని సరిచేయాలని ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి కోరారు. మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్‌లో ఉన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ గౌండ్ల రవీందర్‌గౌడ్ తెలిపారు. మియాన్ గడ్డ నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు నిర్మించే సిసి రోడ్డుకు అనుమతులు ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చేకూర్త గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారేపల్లి పాపారావు, అదనపు పిడి జంగారెడ్డి, ఎంపిడివో వెంకయ్య, ఎంపిఓ గీత, మండల ఏఓ సురేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక, ఏపిఓ నాగభూషణం, ఏపిఎం భీమయ్య, ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రేవతిరెడ్డి, వెటర్నరీ డాక్టర్ జయసుధ, ట్రాన్స్‌కో ఏఈ ప్రదీప్, ఇరిగేషన్ ఏఈ రాధిక, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**మాడ్గుల, జూలై25, ప్రభాతవార్త:-**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు.ఆదివారం మండలంలోని జయరాంతాండ గ్రామ పంచాయితీ లోని సిసిరోడ్లుకు శంకుస్థాపన చేశారు.అనంతరం అప్పారెడ్డిపల్లిలో పల్లె దవాఖానకు భూమిపూజ చేశారు.అనంతరం మాడ్గుల రైతువేదికలో పలువురికి కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 60 ఏళ్ల నుండి చేయాలేని ఎన్నో అభివృద్ది పనులను సియం కెసిఆర్ ఆధ్వర్యంలో తొమ్మిదేళ్లలో చేపట్టినట్లు తెలిపారు.గిరిజన తాండలను గ్రామపంచాయితీగా ఏర్పటు చేసి ప్రత్యేక నిధుల ద్వార అభివృద్ది చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించి గిరుజనులపై సియం తన ప్రేమను చాటుకున్నారన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి,జడ్పీటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి,ఎంపీపీ పద్మారెడ్డి,వైఎస్ఎంపీపీ శంకర్‌నాయక్,సర్పంచ్ పద్మ,ఎంపిటిసి సభ్యులు ఎమిరెడ్డి జైపాల్‌రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ రాజవర్దన్‌రెడ్డి,మాజీ



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎంపీపీ జైపాల్‌నాయక్,రైతుసమన్వయ కమిటి జిల్లా నాయకులు కృష్ణరెడ్డి మాజీ జడ్పీటిసి సభ్యులు పగడాల రవితేజ,లాలయ్యగౌడ్,మార్కెట్ కమిటి డైరెక్టర్ నిరంజన్,గోపినాయక్,బ్రహ్మం,జంగయ్య,జాజీరెడ్డి,ఆరోగ్యరెడ్డి,యాదిరెడ్డి,విష్ణు,మహేష్,ఏర్పుల బిక్కయ్య,తోలు తిర్పతయ్య,ఆనంద్,శ్రీను,జమీల్ పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి విఆర్ఎలు క్షీరాభిషేకం



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,విఆర్ఎలు



పెద్దేముల్‌లో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విఆర్ఏలు

**పరిగి జూలై25,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ వీఆర్ఎలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించడంతో మంగళవారం పరిగి పట్టణంలో వీఆర్ఎలతో కలిసి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఎలను జీవో నెంబర్ 81తో ప్రభుత్వ గుర్తించినందుకు వీఆర్ఎల తరపున సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఎలు,నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

**పెద్దేముల్ మండలంలో...**

**పెద్దేముల్, జులై 25, ప్రభాతవార్త:** సిఎం కేసిఆర్ విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం హర్షనీయమని, కేసిఆర్ తమ పాలిట దైవమని ఆ సంఘం ప్రతినిధులు అమీరుద్దిన్, శ్రీనివాస్, అంజిలయ్య, బాలయ్య, సమీర్‌లు అన్నారు. విఆర్ఏలకు పేస్కేలు అమలుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తు జీఓ విడుదల చేయడం పట్ల మంగళవారం పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించిన సిఎం కేసిఆర్‌కు మరేవరు సాటిరారని అన్నారు. ఇన్నాళ్ళు తాము కష్టపడి చేసిన పనిని సిఎం పెద్దమనసుతో అర్థం చేసుకొని తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం అభినందనీయమని, అందుకు సిఎం కేసిఆర్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారెపల్లితాండా సర్పంచ్ పాండునాయక్, విఆర్ఏలు శ్రీనివాస్, కిష్టప్ప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**-బిఎస్‌పి తాలుక ఇంచార్జీ నర్మద కిష్టప్ప**



సమ్మెకు మద్దతు తెల్పుతున్న తాలుక బిఎస్‌పి నాయకులు.

**బొంరాస్‌పేట్,జూలై25,ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యలయం అవరణలో 20రోజు నిరవధిక సమ్మెకు బిఎస్‌పి తాలుక ఇంచార్జీ నర్మద కిష్టప్ప మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టి మంగళవారంతో 20 రోజులైన కూడా ఉధృతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో మురికి చెత్తాచెదారం తొలగించి గ్రామాన్ని పరిశుభ్రం ఉంచుతున్న కార్మికుల సమస్యలను రాష్ట్రప్రభుత్వం వారి న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించకపోవడం విచారకరమన్నారు.గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు.జీఓ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు,కార్మికుల సంఘం నాయకులు అధ్యక్షులు నర్సిములు,ప్రధానకార్యదర్శి సభాన్,కార్యదర్శి సుధాకర్,కార్మికులు మల్లేష్ యాదవ్,కమలమ్మ, నర్సమ్మ, పారిబాయి,దేవులిబాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శంకర్‌పల్లి, జూలై 25 ప్రభాతవార్త:** చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శంకర్‌పల్లిన్ల సెక్షన్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 26వ తేదీ బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని శంకర్‌పల్లి ఏఈఈ ఆపరేషన్స్ టి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 వరకు మసాని గూడ, లచ్చిరెడ్డిగూడ, కాచిరెడ్డిగూడ, సంకేపల్లి, అంతప్పగూడ, కొండకల్, శేరిగూడ, కొండకల్ తండ, బిడిఎల్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

## అనేశ్వషణ గ్రంథం ఆవిష్కరణ

**కొడంగల్ రూరల్, జులై 25 ప్రభాతవార్తః**

కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎంపీపీ ముద్ద పృదేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో పలువురు కవులు, రచయితలు రాసిన పుస్తకాలను ఆవిష్కరించారు. ప్రముఖ సాహితి వేత్త, రచయిత తూర్పు మల్లారెడ్డి రాసిన అనేశ్వషణ సాహిత్య వ్యాస సంపుటి గ్రంథంను ప్రముఖ కవి రచయిత జి.చెన్నకేశవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలంగాణ పోరాటం, తెలంగాణ రచయితలకు సంబంధించిన 28 పరిశోధనాత్మక వ్యాసాలతో అనేశ్వషణ గ్రంథంను రూపొందించినట్లు రచయిత తూర్పు మల్లారెడ్డి తెలిపారు.

## సిఎం కెసిఆర్‌ను కలిసిన జడ్పిటిసి శైలజ , సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయానందరెడ్డి

**మేడ్చల్, జులై 25. ప్రభాతవార్త ః**

మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయానందరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు, శ్రీరంగవరం గ్రామ సర్పంచ్ విజయానందరెడ్డి సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో కలిసి వెళ్లిన వారు సీఎంను కలిసిన సందర్భంగా మండల అభివృద్దికి దోహదపడాలని సీఎంను కోరినట్లు వారు తెలిపారు.



సీఎం కేసీఆర్‌ను కలిసిన మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయానందరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయానందరెడ్డి

# కోర్టుకు హాజరైన ఉద్యమకారులు



కోర్టుకు హాజరైన ఉద్యమ కారులు.

**తాండూరు, జూలై 25, ప్రభాతవార్త:**

తాండూరుకు చెందిన తెలంగాణ ఉద్యమ కారులు పాతకేసు విచారణ నిమిత్తం మంగళవారం తాండూరులోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు హాజరయ్యారు. తాండూరు పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు అయ్యూబ్‌ఖాన్ గత 2018లో ఆత్మాహుతికి పాల్పడ్డ విషయం తెలిసిందే. అప్పట్లో ఆత్మాహుతికి పాల్పడిన అయ్యుబ్‌ఖాన్ కుటుంబానికి న్యాయం చేయాలని తోటి ఉద్యమ కారులు గాజీపూర్ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ చారీ, తెలంగాణ విద్యార్థి జెఏసి చైర్మన్ భాను, ఫెరోజ్‌ఖాన్‌లు పట్టణంలోని లారీ పార్కింగ్ సమీపంలో భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఉద్యమ కారులు వెంకటేష్‌చారి, భాను, ఫెరోజ్‌ఖాన్‌లపై అప్పట్లో కేసునమోదు చేశారు. అయితే. ధర్నా ఫలితంగా అయూబ్‌ఖాన్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సమాయం కూడా అందజేసింది. గత ఐదేళ్లుగా కేసు కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం తాండూరులోని జూనియర్ సివిల్ జడ్జ్ న్యాయ స్థానంలో వారు కేసు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా ఉద్యమకారుల తరపున కేసు వాదిస్తున్న న్యాయవాది గోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉద్యమకారుడి కోసం ఎన్ని సంవత్సరాలు కోర్టుకు తిరిగినా బాధ లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు జిలాని తదితరులు ఉన్నారు.

## పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్**



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

**పెద్దేముల్, జులై 25, ప్రభాతవార్త:**

రైతులు ప్రతి సీజనులో పండించే పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో పంటల వివరాలను స్థానిక రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ వివరాలను నమోదు చేయడం వల్ల ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటలకు మద్దతు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. రైతు భీమా చేసుకోని రైతులు ఎవరైన ఉంటే వారు ఈ నెల 30 తేది వరకు స్థానిక వ్యవసాయ విస్తీర్ణ అధికారిని సంప్రదించాలని అన్నారు. పంటల పరిశీలనలో భాగంగా అధిక వర్షాలకు పత్తి, కంది పంటలపై తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బాల కోటేశ్వర్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వారసత్వ బిడ్డలకు తీవ్ర అన్యాయం

**దౌల్తాబాద్, జులై 25 ప్రభాతవార్త ః** రాష్ట్ర ప్రభుత్వం పోలీసు నియామక ఉద్యోగాల్లో జీవో నెం.46 ద్వారా వివిధ జిల్లాల్లో నియామకాల సంఖ్య శాతాన్ని తగ్గించి హైదరాబాద్‌కు అత్యధిక శాతం కేటాయించే ప్రయత్నం చేయడం సరైంది కాదని బీసీ పొలిటికల్ జేఏసీ విద్యార్థి సంఘం పులిందర్‌గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర స్థాయి పోస్టులను జిల్లా స్థాయికి కుదించడంతో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు దక్కాలే తప్ప సెటిలర్స్‌కు కాదన్నారు. ప్రభుత్వం జీవో 46పై పునరాలోచించి తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## బీఎస్పీ బిచ్చాల్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**దౌల్తాబాద్, జులై 25 ప్రభాతవార్తః**

దౌల్తాబాద్ మండల పరిధిలోని బిచ్చాల్ బీఎస్పీ నూతన గ్రామ కమిటీని మంగళవారం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్మద కిష్టప్ప ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు బూత్, గ్రామ, మండల స్థాయిలో కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు కుర్వ సాయిలప్ప, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి, యువకులు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్**

**దౌల్తాబాద్, జులై 25 ప్రభాతవార్తః**

18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులతో ఓటర్లుగా నమోదు చేయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ బీఎల్‌వోలకు ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మృతి చెందిన వారి పేర్లను ఓటరు జాబితాలో నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో తిరుమలస్వామి, ఎస్సై రమేశ్‌కుమార్, ఎంపీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డి ట్రస్టు ఉచిత బస్సుపాసుల పంపిణీ

**యాచారం, జూలై25, ప్రభాతవార్త :**

సేవలు అందించిన హర్షులకు అందేవిదంగా చేపడితే అందులో ఉన్న అనందం చెప్పలేనిది.యాచారం మండల పరిదిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బికలంటి చంద్రశేఖర్‌రెడ్డి తన ట్రస్టు అద్వర్యంలో నిరుపేదల కోసం ఎన్నో ఉచ్చిత సేవలు అందిస్తున్నారు.సేవా కార్యక్రమాలలో బాంగంగా మంగళవారం మండల పరిదిలోని నందివనపర్తి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు,దివ్యాంగులకు ఉచ్చిత బస్సుపాసులను అందజె శారు.బిఎన్‌రెడ్డి ట్రస్టు సహాకారంతో విహెచ్‌పిఎస్ నాయకులు కాళ్ల జంగయ్య అద్వర్యంలో టిఎస్‌అర్‌టిసి అధికారుల సమన్వయంతో యాచారం మండల పరిదిలోని వివిధ గ్రామాలలో ఉన్న దివ్యాంగులకు,నిరుపేద ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విధ్యార్థులకు బస్సుపాసులకు అయ్యే ఖర్చు ట్రస్టు అద్వర్యంలో చెల్లించి అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.సేవా కార్యక్రమాలు చెపట్టిన హర్షులైన లబ్ధిదారులకు అందించడంలో ఉన్న తృప్తి మరోకటి ఉండదన్నారు.భవిషత్‌లో నిరుపేదల సంక్షేమం కోసం తనవంతు సహాయ సహాకారం ఎల్లపుడు ఉంటుందన్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా, రాజ కీయలకు సంబందం లేకుండ ట్రస్టు ద్వార సేవలు అందించాలనేదే తన సంకల్పం అన్నారు.దివ్యాంగులకు,విధార్థులకు చేసిన సేవలు ఎన్నడు వృదా కావని ఇలాంటి సేవలు మరేన్నో భవిషత్‌లో చెపట్టనున్నట్లు పెర్కోన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ 1డిపో మ్యానేజర్ కృష్ణారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు.ఇలాంటి సేవలు అందించేవారు అందరికి అదర్శంగా నిలుస్తారని కోనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు కిషన్,టిఎస్‌అర్‌టిసి అదికారులు సరస్వతి, వీరన్న, హన్మంత్‌రెడ్డి,బాల మల్లేష్,శ్రీరాములు,వైవిరెడ్డి,శ్రీనివాస్,గ్రామస్తులు పంది సుధాకర్, పాల్గొన్నారు.





బస్సు పాసులను అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి, అధికారులు